

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 18 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

# అంగన్వాడి కేంద్రాలు
# మరింత మెరుగ్గా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

*సుల్తానాబాద్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి )*

జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనే మియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధి కారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పిల్లలకు యూనిఫామ్ ఎక్కడా కనపడలేదని, అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించడం లేదని, కేంద్రాల నిర్వహణ శుభ్రంగా లేదని, ఈ పరిస్థితుల్లో వెంటనే మార్పులు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు తెలిపారు.

అంగన్వాడి కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేయాలని, పిల్లలు శుభ్రంగా ఉండాలని, బురద, చెత్త లో ఆడుకుంటున్నట్లు పిల్లలను గమనిస్తే టీచర్ల నుంచి సూపర్ వైజర్, సిడిపిఓ వరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని

మిగతా 2 లో...

## బాలుడి మిస్సింగ్ కేసును గంటల్లో చేధించిన పోలీసులు

### – మెట్ పల్లి సిఐ, ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ

*మెట్ పల్లి ,డిసెంబర్ 17, ప్రజాజ్యోతి :*

బాలుడు మిస్ అయ్యాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కాగా పోలీసులు 10 గంటల లోపే కేసును చేదించి బాలుడిని పట్టుకున్నారు. విషయంలోకి వెళితే మెట్ పల్లి పట్టణంలోని ఆదర్శనగర్ కు చెందిన నాంపల్లి లక్ష్మీ నర్సయ్య ల కుమారుడు శ్రీరామ్ (17) మంగళవారం ఉదయం 3 గంటలకు శ్రీ చక్ర స్పేస్ హై స్కూల్ నుండి వెళ్లిపోయాడని అప్పటినుండి తన కుమారుడు కనబడడం లేదని మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందం జగిత్యాల వైపు మరొక బృందం నిజామాబాద్ వైపు పంపించి వెతికించారు. కాగా సిడిఆర్ టెక్నాలజీని ఉపయోగించి మిస్సయిన బాలుడు పెద్దపల్లి లోని కొలనూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నాడని సమాచారం రాగ వెంటనే పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కి చెందిన బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ శంకరను అలర్ట్ చేసి బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ సహాయంతో అబ్బాయిని పట్టుకున్నారు. మిస్సయిన అబ్బాయిని 10 గంటల లోపే పట్టుకున్న సిఐ నిరంజన్ రెడ్డిని, ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ ను, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,మెట్ పల్లి డి.ఎస్.పి రాములు అభినందించారు.



2 లో..

## కరీంనగర్ స్మార్ట్ సిటీ 4 వ డివిజన్ లో
# మేయర్ పర్యటన

- ఖాన్ పురలో 5 లక్షలతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ అభివృద్ధి పనులకు భూమీ పూజ
- చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు
- 1200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగర రూపు రేఖలు మార్చాం
- మరో 100 కోట్లు నిధుల పనులు అభివృద్ధి దశలో ఉన్నాయి
- ఇరుకు గల్లీల్లో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ నిర్మాణం చేసి రోడ్డును విస్తరిస్తున్నాం
- 4 వ డివిజన్ లో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చాలా సౌకర్యాలు కల్పించాం
- మిగిలిన వెండింగ్ అభివృద్ధి పనులను రెండు మాసాల్లో పూర్తి చేస్తాం

## కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం



### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి )*

కేజీబీవీ విద్యార్థినుల సృజనాత్మకత అద్భుతమని.. వారు తయారు చేసిన వస్తువులు ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ పొందిన కేజీబీవీ విద్యార్థినులు తయారు చేసిన వస్తువులతో క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు

మిగతా 2 లో...

## ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



### – ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

*మల్లాపూర్ డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు మల్లాపూర్ మండలంలో సాతారం గ్రామంలో పలు వార్డులో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను

మిగతా 2 లో...

## అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ హెచ్చరించారు. సామ్, మాల్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునెలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా పరీక్షించాలని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవసరమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజడ్ సప్లిమెంట్ ఫీడింగ్ ప్రోగ్రాం సంబంధించిన వీడియోలు గ్రూపులలో షేర్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. సంక్రాంతి నాటికి జిల్లాలో అనాథ శరణాయాలకు, అనాథ పిల్లలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సేకరించి నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.బి.ఎస్.కే వైద్యుల వచ్చి వైద్య పరీక్షలు నిర్వసిస్తున్నారా, పిల్లలకు ఎవరికైనా గుండె సంబంధిత జబ్బులు మొదలగు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని పిల్లలకు మెరుగైన వైద్యం తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి, జనవరి 1 నూతన సంవత్సరంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ పంచాయతీ రాజ్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. సుల్తానాబాద్ లో నిర్మాణం అవుతున్న వృథాశ్రమం, బాలల సదనం పనులు పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం

(మొదటి పేజీ తరువాయి...)

చేయగా మంగళవారం కార్నివాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ, శాంతక్లాజ్, డెకరేషన్ హౌస్, టిష్యూ పేపర్లు తదితర వస్తువులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలకు కార్నివాల్ ఏర్పాటు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కుల మతాలకు అతీతంగా అన్ని రకాల పండుగలకు సంబంధించిన వస్తువులు తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేయాలని జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ కృపారాణి కి సూచించారు. ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికే కరీంనగర్, తిమ్మాపూర్, చొప్పదండి, చిగురుమామిడి, గంగాధర కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలో ఉంచగా..మంగళవారం శంకరపట్నం, మానకొండూర్ కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను అందుబాటులో ఉంచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇచ్చి ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు కృపారాణి తెలిపారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి కార్నివాల్ సందర్శించి రూ.వెయ్యి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతిగా అందించారు. పలువురు వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఆయా కేజీబీవీల ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీ 4 వ డివిజన్ లో పర్యటించిన మేయర్

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి)*



పేద ప్రజలు నివసించే డివిజన్ లలో ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అభివృద్ధి లో భాగంగా మంగళవారం రోజు 4 వ డివిజన్ లో పర్యటించారు. ఖాన్ పుర కాలనీలో కార్పొరేటర్ నుజహత్ ఫర్వీన్ అలీతో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 5 లక్షల నిధులతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ. 4 వ డివిజన్ చాలా వెనుకబడిన ప్రాంతం కావడంతో గతంలో అభివృద్ధి కి నోచుకోలేదన్నారు. గతంలో నిర్మాణం చేసిన డ్రైనేజీ లు, రోడ్లు ప్రస్తుతం శిథిలమై ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. దీంతొ స్థానిక ప్రజల డిమాండ్, కార్పొరేటర్ కోరిక మేరకు డివిజన్ లో శిథిలమైన సీసీ డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఇరుకు గల్లీలతో ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ ఉండటంతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ వేసి గల్లీని విస్తరించడంతో పాటు అపరిశుభ్ర లేకుండా దోమలు పెరగకుండా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. మా పాలకవర్గం ప్రారంభం నుండి ఇప్పటి వరకు 4 వ డివిజన్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి చాలా అభివృద్ధి పనులు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఇంకా మిగిలిన 5 శాతం పెండింగ్ పనులను రెండు మాసాల్లో పూర్తి చేసేలా చర్యలు తీస్కుంటామని అన్నారు. ఈ ప్రాంతం లో పేద ప్రజలు అధికంగా నివసించే ప్రాంతం కాబట్టి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగామని తెలిపారు. గతంలో సీసీ రోడ్లు ఉన్న చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్ వర్కు పనులతో ఆ రోడ్లు పూర్తిగా చెడిపోయాయని తెలిపారు. అలాంటి రోడ్లను కొత్తగా నిర్మాణం చేసే కార్యక్రమం కూడ ప్రారంభం చేశామని తెలిపారు. ముఖ్యంగా డివిజన్ లో మంచి నీటి కొరత లేకుండ సమస్యను పరిష్కరించి ప్రజలకు త్రాగు నీరు అందిమచామన్నారు. అంతేకాకుండా చక్కటి లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి డివిజన్ ప్రజలకు రాత్రివేళ వెన్నెల లాంటి వెలుగులు పంచుతున్నామని అన్నారు. వచ్చే మాసంలో సీఎం అస్యూరెన్స్ పనులు ప్రారంభం అయితే వాటితో డివిజన్ కొంత వరకు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కరీంనగర్ నగరాన్ని నలువైపులా అభివృద్ధి చేయాలనే గొప్ప లక్ష్యం తో మా పాలకవర్గం పని చేసిందని స్పష్టం చేశారు. మా పాలకవర్గ సభ్యులంతదరు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను మా దృష్టికి తేవడం జరిగిందని... దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిగణలోకి తీస్కొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు. కరీంనగర్ చరిత్ర గత 70 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి మా పాలకవర్గం లో జరిగిందని వెల్లడించారు. దాదాపు 1200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేశామంటే అతిశయోక్తి కాదన్నారు. వివిధ గ్రాంట్ల నిధులతో వేగవంతంగా పనులు చేసి కరీంనగర్ నగర రూపు రేఖలు మార్చామని తెలిపారు. కరీంనగర్ నగరం ఇంత గొప్పగా అభివృద్ధి చెందిందంటే మా పాలకవర్గ సభ్యుల కృషి, ప్రజల సహకారం మాజీ మంత్రి, ఎంపీ, ప్రస్తుత మంత్రులు, ఎంపీలు ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్లు, కమిషనర్లు, అధికారుల అందరి సమిష్టి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. ఇంకా నగర వ్యాప్తంగా మిగిన ఎలాంటి సమస్యలు ఉన్న రెండు మాసాల్లో పరిష్కారం చేసి ప్రజలకు వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, డీఈ అయూబ్ ఖాన్, గఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి చేయాలన్నారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. సాతారం గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారుల యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి, కలెక్టర్ దగ్గర ఉండి వివరాలను నమోదు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ హౌసింగ్ ఇఇ, రాజేశ్వర్, ఈఈపిఆర్ అబ్దుల్ రెహమన్, తహసిల్దార్ వీర్ సింగ్, ఎంపీడీవో జగదీష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర లింగాల దేవాలయములో మహాగణపతికి పంచామృత అభిషేకము



*జగిత్యాల రూరల్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:*


జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసాలో బుధవారం రోజున సంకష్టహర చతుర్థి సందర్భముగా ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల వరకు భక్తులందరికీ స్వయంగా పంచామృత అభిషేకం చేసుకునే భాగ్యాన్ని భక్తులందరికీ ఉచితంగానే పంచామృతాలు కలిపి ఇవ్వబడతాయి తెలిపారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ నలమాస గంగాధర్ కోరారు అభిషేకం తర్వాత గణపతి అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం తోపాటు వేద బ్రాహ్మణులతో ఆశీర్వాదం తీర్థ ప్రసాదం అందించడం జరుగుతుందని భక్తులందరికీ అందరికీ మహా గణపతి కృపా కటాక్షాలు కలగాలని భక్తులందరూ ఆహ్వానితులే అని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని సూచించారు

## జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ లో సంతోష్ కు పర్యవేక్షకులుగా పదోన్నతి ఘనంగా సన్మానం



*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లాలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నటువంటి ఏ సంతోష్ కుమార్ నిర్మల్ జిల్లా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయం పర్యవేక్షకులుగా పదోన్నతి లభించింది అక్కడ డ్యూటీ వీధిలో చేరారు ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు డి వి ఏ హెచ్ ఓ డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ సహాయ సంచాలకులు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బి నరేష్ ఆధ్వర్యంలో జరిగింది బదిలీపై వెళ్లినటువంటి సీనియర్ అసిస్టెంట్ శ్రావణిని కూడా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి కార్యాలయపు ఎనిమిరేటర్ వెంకటరమణ పర్యవేక్షకులు అశోక్ సీనియర్ అసిస్టెంట్లు శైలజ కార్యాలయపు సిబ్బంది ఆఫీస్ సభార్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు



# సుల్తానాబాద్ లో  రెండవ ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు



**సుల్తానాబాద్ డిసెంబర్ 17(ప్రజా జ్యోతి)**

తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని చలో అసెంబ్లీకి రెండవ ఏఎన్ఎంలు పిలుపునివ్వడంతో మంగళవారం పలువురు ఏఎన్ఎం లను పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రెండవ ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా చాలి చాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నామని అయినా కానీ మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి ఇంతవరకు రెగ్యులర్ చేయకపోగా, ఖాళీ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమకు ఇస్తున్న వేతనాలు ఆటో ఇతరత్రాచార్జీలకే సరిపోతుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వకపోగా, ప్రభుత్వం పనిభారం మోపడంతో రాత్రింబవళ్లు వెట్టి చాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రెండవ ఏఎన్ఎం లను, రెగ్యులరైజేషన్ చేస్తానని కాలయాపన చేశారని, అప్పుడు ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ ఆందోళన కార్యక్రమాలకు మద్దతు తెలిపారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే పద్ధతి అవలంబిస్తూ మమ్మల్ని అక్రమ అరెస్టులు చేస్తూ, మా యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎం రేవంత్ రెడ్డి కూడా మా యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గతంలో డిమాండ్ చేసిన వారేనని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని రెగ్యులరైజ్ చేయకపోగా ఖాళీ పోస్టుల పేరుతో, తమను రెగ్యులర్ చేయకుండానే రాత పరీక్ష నిర్వహించడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు తోపాటు ఎమ్మెల్యేలు విజయ రమణారావు స్పందించి మా యొక్క రెండవ ఏఎన్ఎంల రాత పరీక్షకు ముందే రెగ్యులర్ చేసి, మిగతా పోస్టులకు రాత పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రెండో ఏఎన్ఎమ్ లకు పై అధికారులు చేయాల్సిన పని కూడా తమపై మోపడంతో ఆన్లైన్ పనులతో పాటు గర్భిణీ స్త్రీలను గుర్తించడం ప్రభుత్వ డెలివరీలు చేయించడం వివిధ రోగాల బారిన పడిన ప్రజలను గుర్తించి వారికి మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రెగ్యులర్ ఏఎన్ఎంల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మిమ్మల్ని ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఈనెల 29న జరిగే రాత పరీక్ష రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని వారు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కడారి సునీల్ వారికి సంఘీభావం తెలిపి రెండవ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు కడారి సునీల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు స్వరూప రాణి, శారద, రజిత, రమాదేవి, రాజేశ్వరి, భూలక్ష్మి, వీణ, పద్మాంజలి పాల్గొన్నారు.

# సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ

**సుల్తానాబాద్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

జిల్లా స్థాయి సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ నెల 15 న గోదావరిఖని పట్టణం యైటింక్లయిన్ కాలనీలోని స్పందన మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ మాట్లాడుతూ, ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి జానపద నృత్యం, చిత్రలేఖనం పోటీలలో 3 మొదటి బహుమతులను పొందారని, విద్యార్థులకు కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నామని అన్నారు. చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం మా విద్యార్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మా కమిటీలను వెంటనే రద్దు చెయ్యాలి

**పార్టీలకతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలి**

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇళ్లను మాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి**

**భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా ఇందిరమ్మా ఇల్లు. పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని భీమ్ దేవరపల్లి బిజెపి మండల అధ్యక్షులు  పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు.  భీమదేవరపల్లి మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందాలని గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకంలో బాగంగా తెలంగాణకు 2 లక్షల ఇళ్లను మంజూరు చేస్తే, కనీసం బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వాటి ని నిర్లక్ష్యం చేసిందన్నారు., ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తామని, ఇందిరా గాంధీ జపం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆవాస్ యోజన పథకం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లగా నామకరణం చేయడానికి సిగ్గుండాలా న్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీస్తామని ప్రకటించి , నేడు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పేరిట రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు అందించాల్సిన ప్రభుత్వం  ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్టు  కనబడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేద అర్హులైన పేదలకు ఇల్లులు కలగానే మిగిలే పరిస్థితి కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం  ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి ప్రభుత్వ అధికారుల ఆధీనంలోనే అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా చూడాలని  భీమదేవరపల్లి భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.



## మద్యం సిండికేట్ పై వివరణ ఇవ్వాలి

**–ప్రపంచ వినియోగదారుల హక్కుల కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్**

**హుజురాబాద్, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి:**

హుజురాబాద్ తో పాటు జిల్లాలోని పట్టణాల్లోని, మండల కేంద్రాల్లోని వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్ గా మారి ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్న విషయంలో ఎక్సైజ్ శాఖ సూపరింటెండ్ వివరణ ఇవ్వాలని ప్రపంచ వినియోగదారుల హక్కుల కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్ కోరారు. మంగళవారం ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కరీంనగర్ జిల్లా సూపరింటెండెంట్ కు రిజిస్టర్ పోస్టు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లాలో విచ్చలవిడిగా సిండికేట్ దంద కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ మధ్యకాలంలో సిండికేట్ దందాపై వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిండికేట్ దందాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## లఘు చెర్ల రైతులపై అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలి





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి)**

లఘు చెర్ల రైతుల పై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ మంగళవారం కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తాలోని  బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనబాట పట్టాయి. కరీంనగర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లా హరిశంకర్ నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామక్రిష్ణ రావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లగుచర్ల రైతుల పై కేసులు ఎత్తివేసి, వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి. దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి కుట్ర అప్పచెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లగుచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, జైలులో నిర్బంధించి వారి పై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతుల పైన మోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే రోజుల్లో లగుచర్ల రైతులకు బిఆర్ఎస్ అండగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతుందని వార్నింగ్ ఇచ్చారు.

## రైతులపై అక్రమ కేసులు ఎత్తేయాలి



**కొడిమ్యాల, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి):**

లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కొడిమ్యాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు కొత్తూరి స్వామి, గడ్డం లక్ష్మారెడ్డి, ప్రభుదాస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:**

ఎన్నికల హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గత పది రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం భోజన విరామ సమయంలో హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్‌లో ఏళ్ల నుంచి సేవలందిస్తున్న 20 వేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని అన్నారు. ఎన్నికల కంటే ముందు వరంగల్లో జరిగిన బహిరంగ సభలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి గౌరవ వేతనం ఇస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సకాలంలో సరైన నిర్ణయం తీసుకోకుంటే, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టే కార్యాచరణకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమ్మె నిర్వాహకులు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్, పురుషోత్తం, లింగమల్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, సంధ్య, వనిత, రాజేష్, భారతి, అశోక్, సత్యనారాయణ, సమత తదితరులు పాల్గొన్నారు.

## 200 వందల సంవత్సరాల క్యాలెండర్ ఆవిష్కరణ

### 200 సంవత్సరాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాల అర్బన్, డిసెంబర్17, ప్రజా జ్యోతి.**

రామ్మన్నపేట్ జిల్లా పరిషద్ హై స్కూల్ టీచర్ అందె నారాయణ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్ రూపొందించిన 200 సంవత్సరాల క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి కె. రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ 1900 సంవత్సరం మార్చి నుండి 2099 సంవత్సరం ఫిబ్రవరి వరకు 200 సంవత్సరాలు క్యాలెండర్ గా ఉపయోగపడుతుంది ఈ క్యాలెండర్ ద్వారా ఆలోచన శక్తి లాజికల్ థింకింగ్ ను అభివృద్ధి చేయవచ్చని క్యాలెండర్ ద్వారా గత సంవత్సరాలు ఒకే మాదిరిగా వచ్చిన సంవత్సరాలు మరియు నెలలు భవిష్యత్తు లో వచ్చే సంవత్సరాలు నెలలు తెలుసుకునే అవకాశం ఉంది కంప్యూటర్ కంటే వేగంగా దీని ద్వారా కాల్కులేషన్స్ తెలుసుకునే అవకాశం ఉంటుంది ఇది జ్యోతిష్కులకు కూడా ఉపయోగపడుతుంది దీని ద్వారా గణితంలో అవగాహన శక్తి పెంపొందించవచ్చని వారన్నారు ఈ క్యాలెండర్ తయారుచేసిన నారాయణను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు





### పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

### జిల్లా ట్రెజరీ అధికారి సీ. హెచ్. సోఫియా

### తెలంగాణ పెనషనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు

### 86 మంది విశిష్ట పెన్షనర్లకు పురస్కారాలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్17, ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోతెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం లో ముఖ్యఅతిథిగా సోఫియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 86 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. పెన్షనర్లకు పొదుపు పథకాలపై ఐ.సి.ఐ.సి.ఎస్. బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, సఖీ సేవలపై అడ్మిన్ లావణ్యలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ కనీస సదుపాయాలు లేని మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగులు, పెన్షనర్లు ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రస్తుతం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి, గతంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హరి ఆశోక్ కుమార్ చేస్తున్న వివిధ సామాజిక సేవలను, సంఘ సభ్యులను అభినందించారు., జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీలేని పోరాడిన చేస్తున్నామన్నారు., ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరం స్పందించి పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లు అందించడం హర్షణీయమన్నారు. అలాగే పెండింగ్ డి.ఏ.లు విడుదల చేయాలని, పీ.ఆర్.సి. ఫిట్మెంట్ 52 శాతం ఇవ్వాలని, అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని, రిటైర్మెంట్ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలని, తదితర ప్రధాన డిమాండ్ల తో పాటు, కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ.టి.ఓ. మధు కుమార్, ఎస్.టి.ఓ. గణేష్, అసిస్టెంట్ రవి, జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సహాయ అధ్యక్షుడు పి. హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్ రావు,, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, మెట్ పల్లి అధ్యక్షుడు వి. ప్రభాకర్ రావు, రాయికల్ అధ్యక్షుడు వై. వేణుగోపాల్ రావు, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి, తొగిటి గంగాదర్, కె. సుధాకర్,, కరుణ, విజయలక్ష్మి, జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాను చనిపోయిన కానీ అతని కండ్లు సజీవం

**జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి.**



జగిత్యాల పట్టణం లోని తులసినగర్ చెందిన 8వ తరగతి విద్యార్థి పసులేటి సాయి రోషన్ తన ఆరోగ్యం బాగోలేకుండా ఉంటుంది అని నా కొరకు మా తల్లిదండ్రులు చాలా ఖర్చు చేస్తున్నారు అని కుమిలిపోయి మద్యహన్నాం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు ఇది గమంచిన చుట్టూ ప్రక్కల వారు సమాచారాన్ని వారి తల్లిదండ్రులకు తెలుపగ వారు వచ్చి చూసేవరకె ప్రాణాలు పోయాఈ అని తెలిపారు తల్లితండ్రులకోరిక మేరకు అతని కండ్లను ఎల్వీప్రసాద్ ఇన్స్టిట్యూట్ కి దానం చేశారు తల్లి పిర్యాదు తో కేస్ ని ఫైల్ చేశారు

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

### 25 మంది రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి,**

జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షుడు మోసం అంజయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన 25 మంది రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమకు తల్లిదండ్రులతో సమానమని వారికి సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన వరమని జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలను సబ్ ట్రెజరీ అధికారి మంజుల నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరేందర్ రెడ్డి, కార్యదర్శులు రామచందర్రావు, లక్ష్మీనారాయణ, కోశాధికారి బి నరేందర్, సంఘం నాయకులు శ్రీధర్ రావు, శంషొద్దిన్, మల్లయ్య, రామచంద్రంతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థికి కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్

**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 17, ప్రజా జ్యోతి.**

జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించిన అండర్ 17 బాలుర కిక్ బాక్సింగ్ పోటీల్లో జగిత్యాల పట్టణం గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న యు. అభిలాష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల పీడి రాధిక తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించి ధ్రువపత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మరింతగా క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రామానుజన్ జి జయ శ్రీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోనగిరి దేవయ్య ..రజాక్. కమలాకర్ రెడ్డి.. రాజేందర్.. సత్యనారాయణ.. పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకున్న తిమ్మాపూర్ పోలీసులు

### అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరు

### బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండలం కార్యదర్శి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి)**

తిమ్మాపూర్ మండలంలో నీ గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది 17 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు మండలంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని అరెస్టులు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది.వీరికి మద్దతుగా సీపీఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి,పిట్టల శ్రీనివాస్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వీరికి సంఘీభావం తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలి, పంచాయతీ సిబ్బంది అందరికీ ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి, ఒకటవ పిఆర్సి లో నిర్ణయించిన ప్రకారం బేసిక్ వేతనం 19500 వేతనంగా చెల్లించాలి, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్విపర్లకు 15,600 పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్లు కు 19,500 చెల్లించాలి, జీవో నెంబర్ 51 ని సవరించాలి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి, పాత కేటగిరీలు అన్నింటిని యధావిధిగా కొనసాగించాలి,విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలనీ, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా అవసర ప్రతిపాదికన కార్మికులను తీసుకోవాలి ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ సమాన వేతనాలు ఇవ్వాలి ప్రమాద బీమా గ్రావిటీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30000 ఆర్థిక సహాయం అందించాలి, వారాంతపు సెలవు పండుగ సెలవులు జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలి ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలి రాష్ట్రంలోని అన్ని గ్రా పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సబ్ ట్రెజరీ ఆఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ డం ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు నారదాసు ఆగం రావు,అధ్యక్షులు బుడిగే అంజయ్య, ఉపాధ్యక్షులు పప్పు శ్రీనివాస్, కోశాధికారి పాఠకుల అంజయ్య, కార్మికులు గోదారి శ్రీనివాస్, గాజుల కుమారస్వామి, దుర్గం శంకర్, డప్పు రామచంద్రం, ఉప్పులేటి అంజయ్య, బరిగెల మల్లవ్వ, గడ్డం లచవ్వ, స్రవంతి, గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

### 25 మంది రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం






**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్, 17, (ప్రజాజ్యోతి)**

జాతీయ పెన్షనర్స్ నోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షుడు మోసం అంజయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన 25 మంది రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమకు తల్లిదండ్రులతో సమానమని,వారికి సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన వరమని జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు అన్నారు.పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలను సబ్ ట్రెజరీ అధికారి మంజుల నివృత్తి చేశారు.రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరేందర్ రెడ్డి, కార్యదర్శులు రామచంద్రరావు, లక్ష్మీనారాయణ, కోశాధికారి బి నరేందర్, సంఘం నాయకులు శ్రీధర్ రావు, శంషొద్దిన్, మల్లయ్య, రామచంద్రంతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామానికి వైకుంఠ రథం వితరణ

### కుటుంబ సభ్యులను అభినందించిన గ్రామస్తులు...

**కోనరావుపేట డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి రామచంద్రం,మధుకర్,మచ్చిందర్,అనిల్ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు విక్కుర్తి దేవవ్వ,లింబయ్య గౌడ్ లు మరణించగా వారి జ్ఞాపకార్థం గ్రామంలో ఏదైనా మంచి కార్యం చేయాలనే ఉద్దేశంతోనే మరణించిన వారిని స్మశాన వాటికకు తరలించేందుకు వైకుంఠ రథాన్ని తమ సొంత ఖర్చులతో చేయించారు. ఆలా ఏర్పాటు చేయించిన వైకుంఠ రథాన్ని మంగళవారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ లకు గ్రామస్తుల సమక్షంలో



అందజేశారు.వారిని స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన బాధితురాలు



**ముత్తారం డిసెంబర్, 17 (ప్రజాజ్యోతి)**

తన స్వంత భూమిని తహసీల్దార్ నిబంధనలకు విరుద్ధంగా వేరే వాళ్లకు పట్టా చేసాడని తన వృద్ధ తండ్రి తో కలసి ఖమ్మంపల్లి గ్రామానికి చేందినా కోండ్ల చంద్రకళ మంగళవారం కార్యలయం ముందు నిరషన వ్యక్తం చేశారు. తన భర్త రవి ప్రైవేట్ వైద్యం చేస్తు వేరే మహిళతో ఉంటు నేను ఖాస్తూ చేస్తున్న భూమిని అమ్ముకుంటున్నాడని సదరు మహిళకు కోటి యాభై లక్షల బిల్డింగ్ కట్టించాడని చంద్ర కళ ఆవేదన వ్యక్తం చేసింది. మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన బర్త మమ్మల్లి పట్టించుకోవడం లేదని తహసిల్దార్ కార్యలయం ముందు నిరసన వ్యక్తం చేసింది ఈ విషయం పై తహసిల్దార్ సుమన్ ను వివరణ కోరగా రవి పేరునా ఉన్న బూమి ని అమ్ముకున్నాడని వాల్లకు రిజిస్టేషన్ చేసాడని బార్య బర్తల విషయంలో మేం ఎం చేయలేమని ఈ సమస్యను కోర్టు లో తేల్సుకోమ్మని చంద్రకళ కు చేప్పినట్టు వారు తెలియజేశారు..

# మానవత్వం చాటుకున్న యూత్ కాంగ్రెస్ నేత



**చొప్పదండి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన పిల్లి గౌరవ్వ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పరిస్థితిని చూసి చలించి చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓడ్నాల యజ్ఞేష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమకొండ మహేష్, కనకట్ల దేవయ్య, పిల్లి మహేష్, కనకట్ల శ్రీనివాస్, పిల్లి భూమయ్య, పల్లె ఆంజనేయులు, సురకాని శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కముతం శ్రీనివాస్, రొండ్ల అనిల్ రెడ్డి, బొల్లాడి అనంతరెడ్డి, కనకట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక




**చొప్పదండి, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

చీఫ్ మినిస్టర్ కప్ రాష్ట్రస్థాయి పోటీలకు రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు తెలిపారు. రెజ్లింగ్ విభాగంలో సిద్దార్థ, సురేష్, చంద్రశేఖర్, రాము బాక్సింగ్ లో నరేష్, రోహిత్, రవి చంద్ర ఎంపికయ్యారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ కెసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు ,ఇనాక్, బాలసుందర్రావు, విక్రమ్ తదితరులు అభినందించారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష



**చిగురుమామిడి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం పెండెం కిషన్ అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు. అయ్యప్ప స్వాములు కిషన్ స్వామిని గురు స్వాములు ఘనంగా ఆశీర్వదించారు. కిషన్ మాట్లాడుతూ ఈ ఆలయంలో ప్రతి ఏటా ఈ బిక్ష సంప్రదాయం కొనసాగిస్తున్నానని, తెలిపారు 25 మంది స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు స్వాములకు బిక్ష ఏర్పాటు చేసే కార్యక్రమం నాకెంతో సంతృప్తిని ఇచ్చిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, గురుస్వామి శేషం నరసింహ చార్యులు, అలాగే అయ్యప్ప స్వాములు బొల్లి శ్రీనివాస్, స్వామి పెసరు సంతోష్, స్వామి బుల్లి రంజిత్, స్వామి రాజ్ కుమార్, స్వామి బాలయ్య, స్వామి గోపీనాథన్, స్వామి సందబోయిన హరీష్, స్వామి నాగరాజు, స్వామి శ్రీనివాస్, స్వామి సదానందం, స్వామి అనిల్, సాయి, అనిల్, తదితరులు స్వాములు పాల్గొన్నారు.

## యాదవ సంఘం భవనానికి భూమి పూజ



**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 17,ప్రజాజ్యోతి,**

కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనాననిర్మాణానికి మంగళవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,పురుమళ్ల శ్రీనివాస్ భూమి పూజ చేశారు అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు మున్సిపాలిటీలు, గ్రామాలలో అవసరమైన చోట్ల కమ్యూనిటీ భవనాలు రోడ్లు,మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా మల్లన స్వామి ఉత్సవాల్లో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**ప్రజా జ్యోతి: జగిత్యాల్, డిసెంబర్ 17**

ఇబ్రహీంపట్నం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామంలోని బిలుకుల మల్లన్న స్వామి జాతర మహోత్సవాల్లో డబ్బా గ్రామ అభివృద్ధి కమిటీ ఆహ్వాన మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఇరువురిని ఆహ్వానించగా కల్వకుంట్ల సుజిత్ రావు వేరే పని నిమ్మిత్తం హాజరు కాలేకపోయారని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుల డోలు డప్పులతో ఘనంగా చైర్మన్ గోవర్ధన్ కు స్వాగతం పలికారు అనంతరం బిల్కుల మల్లన్న స్వామిని దర్శించుకున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు డబ్బా గ్రామ అభివృద్ధి కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వీడీసీ సభ్యుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మరియు రాడే శ్రీనివాస్ ,రాడే మల్లేష్, భూసరి మల్లేష్, రాజారెడ్డి ,లింగన్న, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, నియోజకవర్గ NSUI కార్యనిర్వహక అధ్యక్షులు గద్దల భరత్ రాజ్ , బైండ్ల శ్రీకాంత్, మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం ప్రశాంత్, కానుక దినేష్, సమీర్, సర్కార్ పాల్గొన్నారు

## కరీంనగర్ టౌన్ ఏసీపీగా వెంకటస్వామి

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 17, ప్రజాజ్యోతి,**



కరీంనగర్ టౌన్ ఏసీపీగా వెంకటస్వామి నియమిస్తూ ఇన్చార్జ్ డిజిపి రవిగుప్త సోమవారం రాత్రి అటాచ్ మెంట్ ఉత్తర్వు లు జారీ చేశారు. కరీంనగర్ ఏసీపీగా పని చేస్తున్న నరేందర్ ను డిజిపి కార్యాలయానికి అటాచ్ చేస్తూ రామ గుండం కమిషనరేట్లో సిసిఎస్ ఏసీపీగా పని చేస్తున్న వెంకటస్వామిని కరీంనగర్ టౌన్ ఏసీపీగా అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రిటైర్డ్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే

**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 17,ప్రజాజ్యోతి,**

మంగళవారం పెన్షనర్స్ డే పురస్కరించుకుని విద్యానగర్ లోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో రిటైర్డ్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి,ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి హాజరయ్యారు,ఈసందర్భంగాపోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందిచారన్నారు.వారి సేవలు ఎంతో గొప్పవన్నారు.ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి



పోరాడటం వల్లే ఈ రోజు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కొంతమంది అధికారులైతే విధినిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు.వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు.ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించారు.అనంతరం రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీస్ కమీషనర్ పూల మాల వేసి శాలువాతో సత్కరించారు.నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు ఆదర్శమన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్,టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్,రాజమౌళి,ముంతుజా,ఓ మల్లయ్య,లింగయ్య,డి భూమ్ రెడ్డి,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగుపరచాలి

### డాక్టర్లు సమయపాలన పాటించాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**ప్రజా జ్యోతి: జగిత్యాల్, డిసెంబర్ 17**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ సందర్భంగా O.P. సేవలు, ఆన్‌లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంత మంది డెలివరీలు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు మరియు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ హాస్పిటల్ సూపరిండెంటెండ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు సిబ్బంది తో సమీక్షా సమావేశం






**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నివాస గృహాల పథకం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మంగళవారం రోజు నగరపాలక సంస్థ బిల్లు కలెక్టర్లు, ఈర్వో, ఆర్ ఐలు, వివిధ సెక్షన్ల క్లర్కులతో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే, ఆస్తి పన్నుల వసూలు అంశాల పై అధికారులు సిబ్బందితో సుదీర్ఘంగా చర్చించారు. గత వారం రోజులుగా నగరంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే పై ఆరాతీశారు. డివిజన్ ఏరియా ప్రకారం సర్వే చేస్తున్న తీరు... వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా బిల్ కలెక్టర్లను ఆదాయ పన్నుల వసూలు వివరాలను కూడ అడిగి తెలుసుకున్నారు. సర్వే వేగవంతం, ఆదాయ పన్నుల వసూలు పై అధికారులు, సిబ్బందికి సలహాలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డేట్ లైన్ ప్రకారం డిసెంబర్ 24 లోగా మీ సర్వేను పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ప్రతి రోజు 50 నుండి 60 నివాస గృహాలకు వెల్లి వివరాలను సేకరించి ఆన్‌లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. కనీసం 50 కి ఇడ్లు తగ్గకుండా విజిట్ చేసి సర్వేను వేగవంతం చేయాలన్నారు. నగరంలో ఒక ఏరియాలో కిరాయికి ఉండి ప్రస్తుతం వేరే చోట నివాసం ఉన్నట్లయితే వారిని ఫోన్ కాంటాక్ట్ ద్వారా కలిసి సర్వేలో వివరాలను సేకరించాలన్నారు. సర్వే కోసం ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనల ప్రకారం సర్వే వివరాలను సేకరించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీస్కోవాలన్నారు. అంతేకాకుండా బిల్లు కలెక్టర్లు సర్వే సాగుతో మీ ఆస్తి పన్నుల టార్గెట్ ను నిర్లక్ష్యం చేయరాదని ఆదేశించారు. సర్వే తో పాటు యధావిధిగా మీ ఆదాయ పన్నులు వసూలు చేయాలని సూచించారు. మీకు ఇచ్చిన ఆధాయ పన్నుల టార్గెట్ ను రీచ్ కావాలని కోరారు. పన్నుల వసూలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశం లో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ పాల్గొన్నారు.